**STUDENT STUDY PROJECT WORK**

**ON**

# HISTORY OF EKAVEERA DEVAALAYAM TEMPLE

**SUBMITTED TO**

**DEPARTMENT OF HISTORY**

# KAKATIYA GOVERNMENT COLLEGE, HANAMKONDA

# LIST OF THE PARTICIPATED STUDENTS

| |
|---|
| ADEPU HEMANTHKUMAR |
| AGITHE BHANUPRASAD |
| AZMEERA RAJENDAR |
| BALLA THIRUPATHI |
| BANOTH MAHENDAR |
| BANOTHU BALAJI |
| BANOTHU NARESH |
| BANOTHU SUNITHA |
| BHUKYA MANJULA |
| BONTHA NARESH |
| CHEDUPAKA MADHU |
| CHELUKALA SRINU |
| CHERUKU SINDHUJA |
| CHIDAM SAIKIRAN |
| ERRA VISHNUVARDHAN |
| GADDAM BHARATH |
| GAJULA KALPANA |
| GANGARAPU BHAGATH |
| GANTA MAHESH |
| GODUGU SAMBARAJU |













# 'కాకతీయుల కాలంనాటి ఏకవీర దేవాలయం (మొగిలిచర్ల)

## ఒక చారిత్రక పరిశీలన'

ఆంధ్ర దేశాన్ని పాలించిన రాజ వంశీయులలో శాతవాహనుల తర్వాత అంతటి ప్రాశస్త్యాన్ని పొందినవారు కాకతీయులు. శాతవాహనులు కేవలం ఆంధ్రదేశాన్ని మాత్రమే కాదు కర్ణాటక దక్కను ప్రాంతాలను కూడా పాలించారు. కాకతీయులు మాత్రం కేవలం తెలుగు వారి కోసం ఒక రాజ్యం కావాలనే ఆశయంతో కృషి చేసి ఆంధ్రుల సాంస్కృతిక వికాసానికెంతో పాటుపడ్డారు ఈ విధంగా చూస్తే మొట్టమొదటిసారిగా తెలుగు మాట్లాడే ప్రజలందరినీ ఏకం చేసి పాలించిన ఘనత కాకతీయులకు దక్కుతుంది. తెలుగుమాట ఎక్కడ వినబడితే అక్కడి ప్రాంతాలను జయించి దక్షిణాన కంచి నుండి ఉత్తరాన చత్తీస్‌ఘడ్‌లోని బస్తర్ జిల్లా వరకు, పడమర వాడి–బీదర్‌ల నుండి తూర్పున సముద్రతీరం వరకు ఈశాన్యాన గంజాం జిల్లా వరకు రాజ్యాన్ని విస్తరింపజేసి తెలుగువారిలో జాతీయభావాన్ని రేకెత్తించారు. వారి రాజధాని ఓరుగల్లు మహాంధ్రనగరిగా పిలువబడింది. వీరు సుమారు క్రీ॥శ॥1000 నుండి 1157 వరకు పశ్చిమ చాళుక్యులకు సామంతులుగాను క్రీ॥శ॥ 1158 నుండి 1323 వరకు స్వతంత్రులుగాను పాలించారు. శాసనాధారాలను బట్టి కాకర్త్య గుండ్యన ఈ వంశమూల పురుషుడు "కాకతీయ" అనే పదానికి సంస్కృతీకరణమే "కాకర్త్య".

విద్యానాథుని ప్రతాపరుద్రీయంలో కాకతీయుల కులదేవత 'కాకతి' అనీ, మొదట వారు కాకతి ఆరాధకులు కాబట్టి కాకతీయులయ్యారని, ఆ తర్వాత స్వయంభూదేవుని ఆరాధకులయ్యారనీ సమాచారం ఉంది. కాకతీయ దుర్గరాజు కాజీపేట శాసనంలో కాకతీయులు మూలపురుషుడు గుమ్మడితీగకు పుట్టాడని ఉంది. కాకతీయులు మొదట జైనులనే విషయం సుస్పష్టం, కూష్మాండిని జైనదేవత.[1] కూష్మాండిని అంటే తెలుగులో గుమ్మడమ్మ అని అర్థం. ఈశాసనాన్ని బట్టి వీరు గుమ్మడమ్మ సాంప్రదాయానికి(తీగకు) చెందినవారని గ్రహించవచ్చు.